

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## పెన్షనర్ల సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

నర్సంపేట, డిసెంబర్ 17 : పెన్షనర్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల భవన నిర్మాణం పూర్తయ్యేలా చూస్తానని, ఏవిధమైన స్థల వివాధాలు ఉన్నా పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గంలోని పెన్షనర్లకు సరిపోయే విధంగా భవన నిర్మాణం చేయిస్తానని తెలిపారు. పెన్షనర్ల అధ్యక్షుడు ఈశ్వరమూర్తి, గండి లింగయ్య గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

పరకాల, డిసెంబర్ 17 : నడికూడ మండల వ్యాప్తంగా పలు కారణాలతో మృతి చెందిన పలువురి మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల వినయ్ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, వియన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన రావుల పెద్ద సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, గణపతి రెడ్డి, తప్పర్తి సాంబ శివరెడ్డి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు ఆత్మకూరులో ఘనంగా స్వాగతం

ఆత్మకూరు, డిసెంబర్17 : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆదివారం ఆత్మకూరులో కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతల దర్శనానికి వెళ్తున్న సందర్భంగా ఆత్మకూరులో గజమాలతో ఘనంగా సన్మానం చేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, చౌళ్లపల్లి గ్రామాల సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, కంచే రవి కుమార్, పరకాల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాదాసి శ్రీధర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సందీప్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, గ్రామ అధ్యక్షుడు బయ్యకుమారస్వామి, మత్స్యశాఖ చైర్మన్ బయ్యతిరుపతి, డైరెక్టర్లు గుండెబోయిన శ్యామ్, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## సీతక్కకు వినతి పత్రం అందజేత

ఆత్మకూరు, డిసెంబర్ 17 : కటాక్షపురం, హౌసుబుజుర్గు గ్రామాల ప్రజలతో పాటు, ఎంపీపీ మార్క సుమలతారజనీకర్ కలిసి కటాక్షపురం పెద్ద చెరువు కబ్జా చేశారని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల మంత్రిగా బాధ్యతలు తీసుకుని మొదట సారిగా గ్రామాల నుంచి వెళ్తున్న సీతక్కకు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని చెరవును కాపాడుతానని హామీ ఇచ్చారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు విద్యార్థిని ఎంపిక



ప్రణవి

దామెర, డిసెంబర్ 17: మండల కేంద్రానికి చెందిన సానబోయిన ప్రణవి అండర్-19లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైందని ప్రభుత్వ పాఠశాల పీఈటీ కమలాకర్, హెచ్ఎం రాజేశ్‌కుమార్ ఆదివారం తెలిపారు. ప్రణవి వరంగల్ ఉర్సుగుట్టలోని మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాలలో చదువుకుంటున్నది. ఈ నేపథ్యంలో ఈ నెల 8,9వ తేదీల్లో నల్గొండలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా, పోటీల్లో బ్రౌంజ్ మెడల్ సాధించి కలకత్తాలో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రణవిని తల్లిదండ్రులు స్వప్న-రాజు అభినందించారు.

## కరాటే పోటీల్లో పట్టణ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, డిసెంబర్17: నర్సంపేట పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు 3వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించినట్లు షిహాన్ భవాని చంద్ తెలిపారు. ఆదివారం ఖాజీపేట పట్టణంలో నిర్వహించిన పోటీల్లో నర్సంపేట పట్టణానికి చెందిన తపస్వి, సుభాన్, గురు చరణ్, రాంచరణ్, రిఫిత్ బంగారు వెండి పథకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను షిహాన్ రచ్చ శ్రీనుబాబు అభినందించారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సన్మానించిన అర్చకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పలువురు ప్రధాన అర్చకుడు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ద్వారకపేట శ్రీవేణుగోపాల-వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులుతో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ గంధం నరేందర్, కమిటీ సభ్యులు మోతె నరేందర్‌రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు, అర్చకులు ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాయకులు పాలాయి శ్రీనివాస్, సాంబయ్య తదితరులున్నారు.



చెన్నారావుపేట : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ఆటోడ్రైవర్లు

# ఆటో కార్మికుల పొట్టకొట్టిన ప్రభుత్వం

### నర్సంపేట, చెన్నారావుపేటలో ఆటో డ్రైవర్ల నిరసనలు

నర్సంపేట, డిసెంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసిందని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలో నవ తెలంగాణ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మీ పథకంతో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్ కుంటుంబాలను వెంటనే ఆదుకోవాలని ఆటోయూనియన్ కార్మికులు తమ ఆటోలతో పెద్దఎత్తున ర్యాలీ తీసి, అమరవీరుల స్తూపం వద్ద తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగ యూనియన్ జిల్లా ఆధ్యక్షుడు మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మీ పథకానికి తాము వ్యతిరేకం కాదన్నారు. అదే సమయంలో ఆటోల మీదనే జీవితం కొనసాగిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ.15వేల జీవన భృతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే గాక ఆటో డ్రైవర్ల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని, ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోకపోతే రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి గణేశ్, పిండం వెంకటేశ్వర్లు, జల్లా పరధాన కార్యదర్శి నర్సయ్య, కమిటీ సభ్యులు పూజారి బాబు, సత్యం వెంకన్న, నియోజకవర్గంలోని 20 అడ్డాల అధ్యక్షులు, కర్ణాకర్, సాయి, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

చెన్నారావుపేట: కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం తీసుకువచ్చి ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తుందని తమకు నెలకు 15 వేల జీవన బృతి కల్పించి న్యాయం చేయాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు బుర్రపు భిక్షపతి కోరారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం ఆటో యూనియన్ కార్మికులు ఆటోలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యక్షుడు వైనాల రాజేశ్, కం దిక శేఖర్, కార్యదర్శి జంగిలి సదయ్య, సలహాదారులు సత్యం, వంగపడ్ల రాజు, సభ్యులు దుండి రంజిత్, గాండ్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సంపత్, భిక్షపతి పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ఖానాపురం, డిసెంబర్ 17: మండలంలోని అశోక్‌నగర్ కోదండరామాలయంలో గోదాదేవి రంగనాథస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో భాగంగా మూడోరోజైన ఆదివారం కోదండరామాలయంలో గోదాదేవి రంగనాథస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, శాంతి కల్యాణం వేదపండితుల వైభవంగా నిర్వహించారు. కాగా, శంషాబాద్ ముచ్చింతల్‌కు చెందిన శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ దేవనాథ జీయర్ స్వామి వేడుకలకు హాజరై కనుల వింధుగా జరిపించారు. ఈ వేడుకల్లో భక్తులు, ఆలయ కమిటీ బాధ్యులు, విగ్రహదాతలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు



బహుమతులు అందజేస్తున్న డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్

నర్సంపేట రూరల్, డిసెంబర్ 17 : నేటి బాలల్లో చైతన్యం నింపితేనే రేపు మంచి భావిభారత పౌరులుగా ఎదుగుతారని డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణం ద్వారకపేట సంఘమిత్ర బాల భవన్ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలబాలికల్లో దాగివున్న అంతర్గత నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు. సంఘమిత్ర బాలభవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు చాలా చక్కగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని, అలాంటప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరుకుంటారన్నారు. బాల్యదశలో కళల పట్ల, భాష పట్ల ఆసక్తిని పెంచితేనే రేపు వినూత్నమైన రీతిలో ఆలోచించే పౌరులుగా ఎదిగి నూతన శాస్త్రవేత్తలు, సామాజికవేత్తలుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. అనంతరం డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన తదితర పోటీల విజేతలకు బహుమతులు అందించారు. సంఘమిత్ర ముఖ్యసలహాదారుడు హన్మంతరావు, సంఘమిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అశోక్, సంఘమిత్ర యూత్ ఆరనైజేషన్ సెక్రటరీ తేజస్వీ, సభ్యులు రాయబోసు, రవి, రాణి తదితరులున్నారు.

## ఖోఖో క్రీడాకారుడికి సన్మానం

సంగెం, డిసెంబర్ 17 : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట గ్రామానికి చెందిన ఇమ్మడి సుశాంత్ ఇటీవల నేపాల్ దేశంలో జరిగిన అంతర్జాతీయ ఖోఖో పోటీలో పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం ఎల్గూర్‌రంగంపేటకు చేరుకున్నాడు. యువ కానుక టీమ్ సభ్యుడు ఖోఖో క్రీడాకారుడు సుశాంత్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామానికి పేరు తెచ్చిన సుశాంత్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీ అశోక్‌కుమార్, బీ శంకర్, వీ శ్రవణ్, ఈ సుమన్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, జనగాం శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, అజయ్, అఖిల్‌తో పాటు సుశాంత్ తల్లితండ్రులు ఇమ్మడి పూర్ణ-మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాయంపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేత

శాయంపేట, డిసెంబర్ 17 : మండల కేంద్రమైన శాయంపేటలో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. శాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## స్నేహ సహకార వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి

పరకాల, డిసెంబర్ 17 : స్నేహ సహకార వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల కుమారస్వామి, కోశాధికారిగా ఆడెపు ఆనందం, ఉపాధ్యక్షుడిగా గాదె వెంకట రాజం, గౌరవ అధ్యక్షుడిగా మాడుగుల పాపిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా కామిడి సతీష్ రెడ్డి, కార్యదర్శిగా తవుటం శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా నల్ల శ్రీధర్ రెడ్డి, రంగు పూర్ణ చందర్, ఏడునూతుల వాసుదేవరెడ్డి, ఆడిటర్లుగా ఎం రవి, చిల్లమూరి సదానందం, రఘుపతిని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు రఘుపతి, నిరంజన్, భద్రయ్య, సదానందం, వెంకన్న, రమేశ్, వేణు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

దామెర, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పరకాల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, నగర పరిధిలోని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు.

**శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, హనుమకొండ గారి ముందు**

**O.S. No. 201/ 2023**

సుంచు కౌసల్య ...వాది

మరియు

1)బెల్లపురవ్వల ఉమాదేవి
2)P.బాపు రావు @ బాబురావు ...ప్రతివాదులు

**నోటిసు**

1) బెల్లపురవ్వల ఉమాదేవి, భర్త: పి.బాపురావు @ బాబురావు, వయస్సు: 57 సం.లు, వృత్తి: ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మరియు 2) పి.బాపు రావు @ బాబు రావు, వయస్సు: 59 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: కీర్తినగర్, LIG II-66, గీసుగొండ, వరంగల్, ప్రస్తుత నివాసం: ఇ.నెం. 101/B, వజ్ర అపార్ట్‌మెంట్, బ్రహ్మణవాడ, హన్మకొండ జిల్లా గార్లకు..

మీ ఇద్దరిపై కోర్టులో మీరు తీసుకున్న అప్పును తిరిగి రాబట్టుటకు పైన పేర్కొన్న వాది, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, హనుమకొండలో ఓ.ఎస్. నెం. 201/2023 కేసు వేసినారు. ప్రతివాదులు అయిన మీరు ఎన్నిమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ, మీరు వాటిని తీసుకోకుండా దాటివేయుచున్నందున, కోర్టు వారి ఆదేశానుసారంగా ఇట్టి నోటీసు మీ యొక్క హాజరు నిమిత్తం జారీ చేయనైనది. కావున తేది: 05-01-2024 రోజున, మీరు గానీ, మీ తరుపు న్యాయవాది గానీ కోర్టుకు హాజరు అయి అట్టి దావాకు జవాబు ఇవ్వవలసినదిగా తెలియజేస్తూ, ఇట్టి నోటీసును మీకు పత్రిక ప్రకటన ద్వారా ఇవ్వనైనది. మీరు 05-01-2024 రోజున కోర్టుకు హాజరు కాని యెడల, పరోక్షంగా తీర్పు ఇవ్వబడును.

ఇట్టి నోటీసు కోర్టు ఆదేశాను సారంగా ఇవ్వనైనది.

సం./- **ముద్దసాని సహోదర్ రెడ్డి,** న్యాయవాది, # 1-7-700, శాంతినగర్, హన్మకొండ. సెల్: 9849345333.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-II Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KATKURI SUCHITRA, W/O. DILIP,** Resident of H.No. 25-7-269/2/A, Thilak Nagar, Kazipet. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House with Open Place bearing H.No. 9-48/1 (House Assessment No. 2702), admeasuring to an extent of 297-41 Sq.Yards (OR) 248.80 Sq.Mtrs., RCC Plinth area: 338.00 Sq.Feets, Situated at RAPAKAPALLY (GP), H/o. Dharmasagar (Revenue Village) and (Mandal), Hanumakonda (District), within the Minor Grampanchayath Rapakapally Limits, under the jurisdiction of Sub-District Bheemadevarapalle (2001) and Registration District Warangal Bounded by: Boundaries: North: House of Dayakar, South: Road, East: Road, West: House of Kandukuri Daveed.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-II Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KANUKUNTA RANI, W/O. VEERESHWAR RAO,** Resident of H.No. 17-5-28/2, Kareemabad, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The Open Plot No.8 to an extent of 193.00 Sq.Yards or 161.36 Sq.Mtrs., Out of Sy.No. 314/A (314/A/1) situated at Bollikunta Village, Khila Warangal Mandal (previously it was in Sangem Mandal) Warangal City and District within the limits of GWMC, Warangal and Registration District, Warangal and SRO Warangal Fort is bounded by: East: 30'-0" Road, West: Plot No.7, North: 20'-0" Road, South: Land of Vendors.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.
Cell: 9849365117